క్లుప్తంగా

కుమారస్వామికి విశేష పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబామల్లికార్జునస్వామివార్ల ఆలయ ప్రాంగణంలోని కుమారస్వామి ఉపాలయంలో మంగళవారం సందర్భంగా అర్చకులు విశేష క్రతువులను నిర్వహించారు. కుమారస్వామికి అభిషేకము, సుబ్రహ్మణ్య, అష్టోత్తరము చేసిన అనంతరం స్తోత్ర పారాయణాలు చేశారు.

పీరుసాహెబ్ పేట సొసైటీకి రూ.3 కోట్లు మంజూరు



మంజూరు పత్రం అందజేస్తున్న కేడీసీసీ చైర్‌పర్సన్ ఎస్వీ విజయమనోహరి

మిడుతూరు: మండలంలోని పీరుసాహెబ్ పేట సహకార సొసైటీకి రూ.3 కోట్ల నిధులు (రైతులకు రుణాలు, రైతు నేస్తం, రాజన్న చేయుత, క్రాప్ లోన్) మంజూరైనట్లు సొసైటీ చైర్మన్ నాగతులసిరెడ్డి తెలిపారు. మంగళవారం కర్నూలులోని కేడీసీసీ క్యాంపు కార్యాలయంలో కేడీసీసీ చైర్‌పర్సన్ ఎస్వీ విజయమనోహరి మంజూరు పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాగలూటి సర్పంచ్ ఉషారాణి పాల్గొన్నారు.

సహకార బ్యాంకు సేవలు ఉపయోగించుకోండి

నందికొట్కూరు: సహకార బ్యాంకు రైతులకు, ప్రజలకు అందిస్తున్న సేవలు ఉపయోగించుకోవాలని కేడీసీసీ బ్యాంకు చీఫ్ మేనేజర్ సరోజమ్మ అన్నారు. మంగళవారం పట్టణంలోని సహకార బ్యాంకు వద్ద వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సహకార బ్యాంకు మేనేజర్ రత్నమ్మ, అసిస్టెంట్ మేనేజర్లు శిరీష, స్పందన, సూపర్ వైజర్లు చక్రపాణిరెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

మహానందిని వదలని ఎలుగుబంటి

మహానంది: మహానంది ఆలయ పరిసరాలను ఎలుగుబంటి వదలడం లేదు. తాజాగా మహానంది ఆలయం వెనుక ఉన్న పురాతన శ్రీ కామేశ్వరీదేవి సత్రం పరిసరాల్లో మంగళవారం మరోసారి కనిపించడంతో స్థానికులు, భక్తులు భయాందోళనలకు గురయ్యారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ హైమావతి, ఎఫ్‌బీఓ ప్రతాప్‌లు మహానంది వెనుక వైపు ఉన్న నల్లమల పరిసరాల్లో పర్యటించి వివరాలు సేకరించారు. వారు మాట్లాడుతూ మహానంది పరిసరాల్లోని హోటళ్ల యజమానులు, భక్తులు, ప్రసాదాల వ్యర్థపదార్థాలు వేస్తుండటంతో ఎలుగుబంటి సంచరిస్తుండవచ్చని అభిప్రాయపడ్డారు. ఆలయం వెనుక వైపు ఆహార వ్యర్థ పదార్థాలు వేయకుండా దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలని నోటీసులు జారీ చేసినట్లు చెప్పారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్

మిడుతూరు: మండల కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జంప్‌రోప్ పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సలీంబాషా మంగళవారం తెలిపారు. పాఠశాలకు చెందిన అర్జున్, లక్ష్మీప్రసన్న, మహీధర్, భారతి, మంజుల, సింధూ, గాయిత్రి, పుష్పావతిలు సిల్వర్, బ్రాంజ్ మెడల్ సాధించారన్నారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులతో పాటు శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ ఊర్మిళను అభినందించారు.

చట్టాలే బాలికలకు రక్షణ



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని

నందికొట్కూరు: బాలికలకు చట్టాలే రక్షణగా నిలుస్తున్నాయని సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో జాతీయ న్యాయసేవా దినోత్సవం సందర్భంగా బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించారు. జడ్జి మాట్లాడుతూ చట్టాలపై, రాజ్యాంగ విధులపై, హక్కుల–బాలికల రక్షణ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు శరబయ్య, వెంకటరాముడు, మద్దయ్య, ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

ఆత్మకూరు:విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన అవసరమని ఆత్మకూరు జూనియర్ సివిల్‌జడ్జి తేజా సాయి అన్నారు. పట్టణంలోని శాంతినికేతన్ హైస్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం కరుణాకర్, క్రీస్తుదాసు, న్యాయవాదులు సుదర్శనం, మాణిక్యరావు పాల్గొన్నారు.

పోలీసు బందోబస్తు పెంచాలి

మహానంది: కార్తీకమాసం సందర్భంగా మహానందిలో పోలీసు బందోబస్తు పెంచాలని ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిని కలిసి విన్నవించారు. అలాగే కార్తీకమాసం ఉత్సవాలకు ఆహ్వానించారు. జిల్లా ఎస్పీ స్పందిస్తూ భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేపడతామని చెప్పారు.



గుంతకందాలలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న అంబాల ప్రభాకర్‌రెడ్డి



నందికొట్కూరులో మాట్లాడుతున్న జేసీఎస్ కన్వీనర్ అబుబక్కర్



బ్రాహ్మణకొట్కూరులో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రవి యాదవ్



గోపవరంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చెలిమిల్లలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

- ఊరూరా వై ఏపీ నీడ్స్ వైఎస్ జగన్ కార్యక్రమం
- ఇంటింటా సంక్షేమ పథకాలను వివరించిన వైఎస్సార్‌సీపీ నాయకులు



ఆత్మకూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న చైర్ పర్సన్ ఆసియామారూఫ్, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు

ఆత్మకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియమారూఫ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్ అన్నారు. పట్టణంలోని లక్ష్మీనగర్ సచివాలయ పరిధిలోని పెద్ద పీర్ల వీధిలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి..? కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి అందించని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించారని చెప్పారు. ప్రధానంగా పేద ప్రజలకు నవరత్న పథకాలు, సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల ద్వారా ఎన్నో పథకాలను అందిస్తూ పేదల సంక్షేమానికి కృషి చేశారన్నారు. సచివాలయ పరిధిలో రూ.18,11,68,075 లు వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజల ఇళ్ల ముంగిళ్లకు చేరాయన్నారు. అంతకుమునుపు వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించి, సమాచార బ్రోచర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాజమోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, జేఏసీ కన్వీనర్ సుల్తాన్, వరాల మాలిక్, రెహమాన్, పార్వతి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలి

వెలుగోడు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎన్నిక కావాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం గుంతకందాల గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఎంత ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) చేశారన్న వివరాలతో బోర్డు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ లాలం రమేష్, గ్రామ సర్పంచ్ అచ్చెమ్మ, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, ఎం.శివయ్య, మల్లికార్జున, ఎంపీటీసీ సుమలత, వెలుగోడు సర్పంచ్ వేల్పుల జయపాల్, మండల కార్యదర్శి కే.రామ్మోహన్ రెడ్డి, వాడాల శ్రీను, శివుడు,పాల్గొన్నారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

నందికొట్కూరు: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని జేసీఎస్ కన్వీనర్ అబుబక్కర్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కోటా వీధిలోని 5వ సచివాలయం పరిధిలో 19, 23వ వార్డుల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. 5వ సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు డీబీటీ–నాన్ డీబీటీ కింద రూ. 8, 54, 00, 959 కోట్లు, అభివృద్ధి పనులకు రూ. 3,72,72,573 (మొత్తం రూ. 12,26,73,532) ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, కౌన్సిలర్లు చెరుకు సురేష్, గుర్రాల లక్ష్మీదేవి, హమీద్, అశోక్, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్‌బేగ్, కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాసరెడ్డి, నాయకులు రాజు, జబ్బార్, గోవిందారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నందికొట్కూరు రూరల్: ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రవి యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామ సచివాలయం పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కరిమున్నీసా, సహకార సొసైటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, సర్పంచ్ మరియమ్మ, ఎంపీటీసీలు నాగేశ్వరరావు, సురేష్, జేఏసీ కన్వీనర్ ఓంకార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే ధ్యేయం

కొత్తపల్లి: మండల పరిధిలోని గోకవరం సచివాలయం వద్ద సర్పంచు కలబండి మారెన్న, ఎంపీడీఓ మేరిల అధ్యక్షతన పల్లెకుపోదాం కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు సోమల సుధాకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. గోకవరం అభివృద్ధికి, సంక్షేమ పథకాల కోసం రూ.19,24,60,800 ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ–2 చిమ్మె జయమ్మ, జేసీఎస్ కన్వీనర్ పి.నాగలక్ష్మిరెడ్డి, కో–ఆప్షేడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, ఉపసర్పంచు లక్ష్మీనారాయణ, నాగంపల్లి సొసైటీ సభ్యుడు అచ్చిరెడ్డి, నందికుంట ఎంపీటీసీ బాలరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పాములపాడు: చెలిమిల్ల గ్రామ సచివాలయ పరిధిలోని ప్రజలకు 33 సంక్షేమ పథకాలకు సంబంధించి రూ.22,72,23,373 ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చెలిమిల్ల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈఓపీఆర్డీ శ్రీనివాసులు నాయుడు, సర్పంచు కోట్ల చంద్రారెడ్డి, ఎంపీటీసీ సురేష్‌లతో కలిసి సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచులు రామస్వామి, చింతల నారాయణ, వరప్రసాదరావు, జేసీఎస్ మండల కన్వీనర్ నాగరాజు, సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, డైరెక్టర్ గోపాల్, మాజీచైర్మన్ రమణారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

పగిద్యాల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని జెడ్పీటీసీ పుల్యాల దివ్య, పార్టీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి, సచివాలయ కన్వీనర్ రమేష్‌నాయుడు అన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా మంగళవారం లక్ష్మాపురం–2 సచివాలయం పరిధిలోని పడమర ప్రాతకోటలో అధికారులు, పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగి జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటరమణ, ఈఓఆర్డీ నాగేంద్రయ్య, వైస్ ఎంపీపీ బోరెల్లి శ్యామలమ్మ, కో ఆప్షన్ సభ్యులు అస్లాంబాషా, సింగిల్‌విండో డైరెక్టర్ దివాన్‌సాహెబ్, నాయకులు రమణప్రసాద్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే లక్ష్యం

మిడుతూరు: పేదల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ అన్నారు. మంగళవారం మండలపరిధిలోని చౌట్కూరు గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మదార్ సాహెబ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పీరుసాహెబ్ పేట సహకార సొసైటీ చైర్మన్ నాగతులసిరెడ్డి, వైస్ ఎంపీపీ నబీరసూల్, మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ మౌలా, నాయకులు పాల్గొన్నారు.

మరోమారు జగనన్నను ఆశీర్వదించండి

జూపాడుబంగ్లా: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమ పథకాలను చూసి మరోమారు ఆయనను సీఎంగా ఆశీర్వదించాలని జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి కోరారు. మంగళవారం జూపాడుబంగ్లా సచివాలయం–2 వద్ద ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని సర్పంచ్ మొట్టిబాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. సంక్షేమ పథకాలకు సచివాలయం–2 పరిధిలో రూ.17.90 కోట్లు, సచివాలయం–1 పరిధిలో రూ.18.25కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మోతెవెంకటమ్మ, ఎంపీడీఓ నూర్జహాన్, ఈఓపీఆర్డీ మధుమోహనచక్రవర్తి, జిల్లా వైఎస్సార్సీపీ జాయింట్ సెక్రెటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు హేమశేఖర్‌రెడ్డి, దొడ్డాసు ధాకర్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ స్వరాజ్యం

మహానంది: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ స్వరాజ్యం సాధ్యమని మహానంది మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొమ్మా పాలమహేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ, జేసీఎస్ కన్వీనర్ కేవీఆర్ మహేశ్వరరెడ్డి అన్నారు. వైస్ ఎంపీపీ కుంచపు లక్ష్మీనరసమ్మ, సర్పంచ్ కందుల వరలక్ష్మమ్మల ఆధ్వర్యంలో బుక్కాపురం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి రూ. 29,63,50,253 మేరకు అందిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో అల్లినగరం సర్పంచ్ మద్దుల లక్ష్మీదేవి, ఎంపీడీఓ శివనాగజ్యోతి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ శరభారెడ్డి, గ్రామ ముఖ్యనేతలు కందుల వెంకటసుబ్బారెడ్డి, కుంచపు శ్రీనివాసులు, కందుల రఘురామిరెడ్డి, వెంకట్రాముడు, బాలవెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏ.కోడూరు గ్రామంలో..

బండిఆత్మకూరు మండలం ఏ.కోడూరు గ్రామంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి గ్రామానికి రూ.24,59,35,279 మేరకు లబ్ధి చేకూరిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ ముడిమెల పుల్లారెడ్డి, సర్పంచ్ జ్ఞానాభరణం, పార్నపల్లె సర్పంచ్ షేక్ షబ్బీర్ అహమ్మద్, సొసైటీ చైర్మన్ శివలింగం, మార్కెట్‌యార్డు డైరెక్టర్ విక్రమసింహనాయక్ పాల్గొన్నారు.



జూపాడుబంగ్లాలో ఓ ఇంటి వద్ద ఏపీ కి జగనే ఎందుకు కావాలో వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పగిడ్యాలలో సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న పుల్యాల నాగిరెడ్డి, రమేష్‌నాయుడు



చౌట్కూరులో మాట్లాడుతున్న ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ



బుక్కాపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఏ.కోడూరులో మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న నాయకులు

మొబైల్ వినియోగదారులకు మెరుగైన సేవలు



అవగాహన కల్పిస్తున్న ట్రాయ్ కాగ్ మెంబర్ డాక్టర్ బత్తుల సంజీవరాయుడు

నందికొట్కూరు: మొబైల్ వినియోగదారులకు ట్రాయ్ మెరుగైన సేవలు అందిస్తున్నట్లు ట్రాయ్ కాగ్ మెంబరు డాక్టర్ బత్తుల సంజీవరాయుడు చెప్పారు. మంగళవారం పట్టణంలోని బసిరెడ్డి డిగ్రీ కళాశాలలో టెలి కమ్యూనికేషన్ వినియోదారుల సదస్సులో విద్యార్థులకు ట్రాయ్ సేవలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ 1997లో టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టెలికం వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటం ట్రాయ్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ టెక్నికల్ అధికారులు బొజ్జయ్య, శ్రీనివాసులు, శంకర్, చంద్రశేఖర్‌రెడ్డి, సూర్యనారాయణ, బసిరెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాస పూజలు

కొత్తపల్లి: మండలంలోని ప్రాచీన ఆలయాల్లో మంగళవారం కార్తీకమాస పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. కొలనుభారతిదేవి ఆలయంలో సరస్వతి దేవి అమ్మవారిని ఆలయ పురోహితులు శ్రీనివాస శర్మ నూతన వస్త్రాలంకరణ, పూలమాలలతో అలంకరించి విశేష పూజా కార్యక్రమాలు చేపట్టారు. సంగమేశ్వరంలో ఎగువ పుష్కర్‌ఘాట్ వద్ద ఉన్న ఉమామహేశ్వరాలయంలో పురోహితుడు తెలకపల్లి రఘురామశర్మ శివలింగాన్ని, లలితాదేవి అమ్మవారిని నదిజలాలతో అభిషేకించి పూజలు చేశారు. అలాగే నదిలో నీటిమట్టం పెరుగుతుండడంతో పుట్టిలో వెళ్లి సంగమేశ్వరాలయ ముఖమంటపానికి మామిడి తోరణాలు కట్టి పూజలు చేశారు.

మహానందిలో భక్తుల సందడి

మహానంది: కార్తీకమాసం సందర్భంగా మహానందిలో భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాలకు చెందిన వేలాది సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఉదయాన్నే ఆలయానికి చేరుకుని స్థానిక కోనేరుల్లో పుణ్యస్నానాలు ఆచరించి నందిస్తూపం, నాగులకట్ట, ఉసిరిచెట్ల వద్ద కార్తీకదీపాలు వెలిగించారు. శ్రీ కామేశ్వరీదేవి, శ్రీ మహానందీశ్వరస్వామి వార్లను దర్శించుకుని పూజలు చేపట్టారు. సూర్యనంది, గరుడనందీశ్వరస్వామి ఆలయాల్లోనూ పూజలు నిర్వహించారు. అలాగే బండిఆత్మకూరు మండల పరిధిలోని ఓంకారంలో కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఈఓ నాగప్రసాద్ తెలిపారు.

శివసప్తాహ భజనలు ప్రారంభం



ప్రారంభపూజలు నిర్వహిస్తున్న ఈఓ,అర్చకులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానంలో అఖండ శివచతుస్సప్తాహ భజనలు ప్రారంభమయ్యా యి. దేవస్థానం ఈఓ డి పెద్దిరాజు, అర్చకులు, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి భజనలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఓ మా ట్లాడుతూ..ఏటా కార్తీక మాసంలో అఖండ శివ భజనలు నిర్వహిస్తారని, దీంతో భక్తుల్లో మరింత ఆధ్యాత్మికత పెంపొందడమే కాకుండా క్షేత్ర వైశిష్ట్యం కూడా పెరుగుతోందన్నారు.. రాత్రి, పగళ్లు నిరంతరంగా జరిగే ఈ అఖండ శివభ జ నలు మార్గశిర శుద్ధ పాడ్యమి రోజున ముగుస్తా యి. కర్నూలుకు చెందిన గురు నిమిషాంబదేవి భజన మండలి, చెన్నకేశవనాటక కళామండలి, కర్ణాటకకు చెందిన మల్లికార్జున భజన సంఘం,సుంకేశ్వరాహాల్ (రాయచూర్), మౌళిబసవేశ్వరభజన సంఘ, ప్రభులింగసేవా సంఘ తదితరులు భజనలు చేయనున్నారు.

పశుగ్రాసం దగ్ధం

నందికొట్కూరు: పట్టణంలోని కర్నూలు రోడ్డు వైపు ఉన్న బైరెడ్డి నగర్‌కు చెందిన కుమ్మరి శివుడు పశువుల కోసం ఏర్పాటు చేసుకున్న ఐదు ట్రాక్టర్ల వరి గడ్డి వాముకు మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. మంటలు ఎగిసి పడటంతో చుట్టుపక్కల వారు గమనించి ఆర్పేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. రూ. 70 వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

రైతులకు వరం 'భూహక్కు– భూరక్ష'

పాములపాడు: రైతులకు జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం ఓ వరమని తహసీల్దార్ రత్నరాధిక అన్నారు. మంగళవారం మండలంలోని మద్దూరు గ్రామంలో జగనన్న శాశ్వత భ హక్కు - భూ రక్ష పథకం రీ సర్వేపై రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రౌండ్ వ్యాలుడేషన్ గుర్చి 9(2) నోటీసులు ఇచ్చి భూమి కొలతల వివరాలు వివరించారు.

దేవస్థానానికి సిమెంట్ విరాళం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలదేవస్థానానికి మంచిర్యాల జిల్లా దేవపూర్‌కు చెందిన ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్ వారు ఒక టోల్ సిమెంట్‌ను విరాళంగా అందజేశారు. ఈ మేరకు ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బాలాజీ రావు సంబంధిత పత్రాలను ఆలయ ప్రాంగణంలో ఈఓ డి. పెద్దిరాజుకు అందజేశారు. ఏఈఓ మోహన్, సీనియర్ స్వామివార్ల ప్రధానార్చకులు శివప్రసాద్ స్వామి తదితరులు ఉన్నారు

అభివృద్ధికి ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరిక

- శ్రీశైలం నియోజకవర్గంలో టీడీపీకి దెబ్బమీద దెబ్బ
- వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు
- ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి



ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన సిద్ధపల్లి టీడీపీ కార్యకర్తలు

ఆత్మకూరు: శ్రీశైలం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీలోకి వరుస చేరికలతో టీడీపీకి షాక్‌లపై షాక్‌తో కోలుకోలేని దెబ్బ పడుతోందని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలోకి పెద్ద ఎత్తున వివిధ గ్రామాల కార్యకర్తలు తరలి వస్తున్నారని ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. పట్టణలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం సిద్ధపల్లి గ్రామానికి చెందిన 25 కుటుంబాల సభ్యులు టీడీపీ వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే శిల్పా వీరికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన శ్రీనివాసులు, పెద్ద దరగయ్య, చిన్న దరగయ్య, చిన్నస్వామి, వెంకటపతి, ధర్ముడు, కొమ్మరిరమణతో పాటు 25 కుటుంబాల సభ్యులు పార్టీలో చరినవారిలో ఉన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సీఎం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు.

తమవి టీడీపీ లాగా బోగస్ చేరికలు కావు

తమ పార్టీలో చేరే కార్యకర్తలవి టీడీపీలా బోగస్ చేరికలు కావని, స్వచ్ఛందంగా ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారని ఎమ్మెల్యే శిల్పా అన్నారు. ఇటీవల ఆత్మకూరు, బండిఆత్మకూరు మండలాల్లో వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలో చేరిన వ్యక్తులు టీడీపీకి చెందిన వారేనని, వారి టీడీపీలోనే చేరడం బోగస్ కాదా అని చెప్పారు. తమ పార్టీలో చేరికలకు ముఖ్యమంత్రి అందిస్తున్న నవరత్న పథకాలు, నియోజకవర్గంలో తాను చేస్తున్న అభివృద్ధే ప్రధాన కారణమన్నారు. తనపై నమ్మకం ఉండి , పెద్ద ఎత్తున పార్టీలోకి చేరికలు రావడం ఆనందంగా ఉందన్నారు. తాను అన్ని వేళలా పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. అంతకుమునుపు ఎమ్మెల్యేను సిద్ధపల్లి గ్రామప్రజలు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల అధ్యక్షులు సయ్యద్‌మీర్, రాజమోహన్‌రెడ్డి, సిద్ధపల్లి గ్రామ సర్పంచ్ ఎల్లారెడ్డి, భాస్కర్, హనుమంత్‌రెడ్డి తో పాటు లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

బస్సు యాత్ర ఏర్పాట్ల పరిశీలన

పట్టణంలో ఈ నెల 24న నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర ఏర్పాట్లను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మంగళవారం పరిశీలించారు. పట్టణంలోని మార్కెట్‌యార్డ్, గౌడ్‌సెంటర్‌ను పరిశీలించి బస్సు యాత్ర నిర్వహణకు గౌడ్‌సెంటర్ సమంజసంగా ఉంటుందని భావించారు. బస్సు యాత్ర కోసం తరలివచ్చే వేలాది మంది పార్టీ కార్యకర్తలు ప్రసంగాలు వీక్షించేందుకు ఎల్ఈడీ బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా భువనేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పువ్వాడ భాస్కర్, విజయచౌదరి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ బాలస్వామి, జేఏసీ సభ్యులు సుల్తాన్, మురళి, యూనస్, ఎస్ఐ కృష్ణమూర్తి యాదవ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం



రోగులకు వైద్యం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ఆత్మకూరు: రాష్ట్రంలోని ప్రతిఒక్కరికీ మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్, కో ఆప్షన్ సభ్యులు రషీద్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ మహబూబ్‌బాషా, పట్టణ అధ్యక్షులు సయ్యద్‌మీర్ అన్నారు. పట్టణంలోని రహమత్‌నగర్ లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. తిమోతి, రాముడు, ముర్తుజా, షఫీవుల్లా, పాన్‌బాషా పాల్గొన్నారు.

ప్రత్యేక బైబిల్ తరగతులు

శ్రీశైలంప్రాజెక్ట్: ఆంధ్రా బాప్టిస్ట్ మిషనరీ మెయిన్ చర్చిలో గత నాలుగు రోజులుగా ప్రత్యేక బైబిల్ తరగతులు నిర్వహించారు. సుమారు 200 మంది చిన్నారులు తరగతుల్లో పాల్గొన్నారు. చిన్నారులకు, వలంటీర్లకు సర్టిఫికెట్లను సంఘపెద్ద వినుకొండ మేరీ లలితమ్మ అందజేశారు.

భావిభారత పౌరులుగా ఎదగాలి



పగిడ్యాలలో దేశ నాయకుల వేషధారణలో నెహ్రూ చిత్రపటానికి జోహార్లు అర్పిస్తున్న విద్యార్థులు

జూపాడుబంగ్లా: విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదిగి సమాజాభివృద్ధికి దోహదపడాలని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని మోడల్, గురుకుల, ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పగిడ్యాల: స్థానిక భవిత కేంద్రం, గ్రంథాలయం , మండలంలోని అన్ని పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ సుభాన్ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

నందికొట్కూరు: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(కోట) హెచ్ఎం సలీంబాషా ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా శాప్ కో ఆర్డినేటర్ శ్రీనాథ్, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిడుతూరు: మండలకేంద్రమైన మిడుతూరులోని గ్రంథాలయంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ఎంపీడీఓ జీఎస్ఎస్‌రెడ్డి హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

వెలుగోడు: స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో జిల్లా పరిషత్ కో–ఆప్షన్‌సభ్యుడు సయ్యద్ సులేమాన్ పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

నందికొట్కూరు: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని గ్రంథాలయ అధికారి మురళీధర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే కొత్తపల్లి, పాములపాడు, జూపాడుబంగ్లా గ్రంథాలయాల్లో లైబ్రేరియన్లు శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రవంతి ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.